అలరి

ALLARI

చెప్పుకోండి

1. సాంబార్ సరస్సు ఏ రాష్ట్రంలో ఉన్నది?
2. ఉర్దూ కాకుండా మిగిలిన భారతీయ భాషలకు మూల లిపి ఏది?
3. నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడు ఎవరు?

పదస్పృష్టి

కింద ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Hotel

Ex : Hot

నర్సరీ

Little Miss Muffet
Sat on a tuffet,
Eating her curds and whey;
Along came a spider,
Who sat down beside her
And frightened Miss
Muffet away

చేసిన సాయం

సీతాపురం నివాసి

ధర్మయ్య వడ్డీవ్యాపారం చేస్తుంటాడు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు డబ్బు అవసరం ఏర్పడిన ప్పుడు.. ఏదైనా వస్తువును ధర్మయ్య దగ్గర తనఖా పెట్టి, అప్పు తెచ్చుకుంటారు. పక్క గ్రామం పార్వతీపురంలోనూ రామయ్య అనే వ్యాపారి ఉండేవాడు. అతను బాగా డబ్బున్న వ్యక్తి. పది ఎకరాల భూమి కూడా ఉంది. అతను కూడా అవసరమైన వారికి వడ్డీ లేకుండానే చిన్నమొత్తంలో అప్పులు ఇస్తుంటాడు. అయితే.. రామయ్యకు ఒక చెడ్డ గుణం ఉంది. 'ఫలానా వారికి అవసరమైతే.. డబ్బులు ఇచ్చాను!' అంటూ, వ్యాపారంలో బాగా సంపాదిస్తున్నాడని అందరూ చెప్పుకొంటుంటారు. అలాగే, ఏదైనా వస్తువును తనఖా పెట్టుకోనిదే నయా పైసా కూడా ఇవ్వడట కదా!?'' అన్నాడు రామయ్య. ''ఆయన గురించి తెలియని వారు అలాగే అనుకుంటారు. నిజానికి ధర్మయ్య వస్తువులను తాకట్టు పెట్టుకుని ధనం సహాయం చేసేది.. తీసుకున్న వాళ్లు ఎగ్గొట్టకుండా ఉండటానికే! అసలుతోపాటు వడ్డీ ముట్టిన తరువాత.. అప్పు తీసుకున్నవారి ఇంట్లో ఏదైనా వేడుక జరిగితే, ధర్మయ్య తప్పక హాజరవుతాడు. వారివద్ద తీసుకున్న వడ్డీ డబ్బు మొత్తాన్నీ, తిరిగి వారికే కానుకగా ఇస్తుంటాడు'' అంటూ ధర్మయ్య మంచితనం గురించి అసలు విషయం చెప్పాడు చంద్రయ్య. ''అయ్యో! ఈ విషయం నాకు తెలియదు'' అన్నాడు రామయ్య. ''ధర్మయ్య చేస్తున్న సాయం మూడో కంటికి తెలియదు. నువ్వు కూడా ప్రజలను అవసరానికి ఆర్థికంగా ఆదుకున్నా.. గొప్పగా ఊరంతా ప్రచారం చేసుకుంటున్నావు. ఇది మంచి పద్ధతి కాదు!'' అంటూ చంద్రయ్య హితవు చెప్పాడు. ''చంద్రయ్యా! నా తప్పు తెలుసుకున్నాను. ఇక మీదట ఎప్పుడూ అలా చేయను'' అన్నాడు రామయ్య.

కథ

నీతి : కుడి చేతితో చేసిన సాయం ఎడమ చేతికి కూడా తెలియకూడదు.

• యు.విజయశేఖర రెడ్డి

ఆడుకుందాం

1. రాజస్థాన్, 2. ఆరెంజ్ రంగు, 3. రిఫ్రిజిరేటర్, 4. NURSE, ORANGE

ఖాళీలను పూరించండి

URSE

RANGE

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా: zindagi@ntnews.com

ఎటెక్ ఫ్యాండ్స్

జి. వినయ్, హవేలీ ఘనపూర్

జతచేయండి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి

బతుకమ్మను పేర్చుతున్న ఎమ్మెల్సీ కవిత

బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలు

పూల సింగిడి

- ఆర్మూర్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు
- బతుకమ్మలను పేర్చి.. ఆడిపాడిన ఎమ్మెల్సీ కవిత
- భారీగా తరలివచ్చిన మహిళలు
- పూలవనాన్ని తలపించిన ఆర్మూర్ పట్టణం

ఒక్కేసి .. పువ్వేసి చందమామ..

జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత గురువారం ఉదయం పెర్కిట్‌లోని గురడిరెడ్డి సంఘంలో ఎమ్మెల్యే సతీమణి రజితారెడ్డి.. స్థానిక మహిళలతో కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. అలాగే మామిడిపల్లిలోని కౌన్సిలర్ సంగీతా రవిగౌడ్ ఇంట్లో, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతీసింగ్ ఇంట్లో బతుకమ్మలను పేర్చారు. అనంతరం ఆర్యవైశ్య సంఘంలో మహిళలతో కలిసి బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినితా పవన్ నివాసంలో బతుకమ్మను స్థానిక మహిళలతో కలిసి పేర్చారు. ఎమ్మెల్సీ కవితకు స్థానిక మహిళలు సంప్రదాయం ఉట్టిపడేలా మంగళహారతులు, బ్యాండ్ మేళాలతో స్వాగతం పలికారు. ర్యాలీగా వారి ఇండ్లకు చేరుకొని కన్నుల పండవగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. స్థానిక మహిళలతో బతుకమ్మ ఆడిపాడి స్థానికుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపారు.

సెల్ఫీ టైమ్..

నందిపేట్, అక్టోబర్ 19: ఆర్మూర్ పట్టణం పూలవనమైంది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు బతుకమ్మ వేడుకలతో సందడిగా మారింది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహిళలతో కలిసి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. పట్టణం లోని పలువురి ఇండ్లల్లో బతుకమ్మలను పేర్చారు. అనంతరం గోల్‌బంగ్లా నుంచి ఊరేగింపుగా బయల్దేరారు. పొద్దుపోయాక జంబి హనుమాన్ మందిరం ఆవరణలో రంగురంగుల విద్యుత్ కాంతుల మధ్య వేలాది మంది మహిళలతో కలిసి కవిత బతుకమ్మ ఆడారు. మహిళలు భారీగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం జనసంద్రాన్ని తలపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పువ్వులను దేవుడిలా పూజించి పండగ చేసుకుంటామన్నారు. బతుకమ్మ పండగకు ఎంతో విశిష్టత ఉందని, ఈ విశిష్టతను పండగ సంస్కృతి, సంప్రదాయాన్ని పిల్లలకు వివరించి పాటలను నేర్పించాలని ఆమె సూచించారు. బతుకమ్మను పండగను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి గౌరవిస్తున్నదని, తంగేడు పువ్వును రాష్ట్ర పువ్వుగా గుర్తించడం గర్వకారణమన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా గెలవబోతున్నారన్నారు. బతుకమ్మ పండుగ కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారని ఎమ్మెల్సీ అన్నారు. కార్యక్రమంలో ఆశన్నగారి జీవన్ రెడ్డి -రజితారెడ్డి దంపతులు మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినితా పవన్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల సందర్భంగా ఆర్మూర్ పట్టణంలో వివిధ జానపద రూపాల్లో ర్యాలీ నిర్వహిస్తున్న కళాకారులు

యువతులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

చందూర్ మండలం లక్ష్మాపూర్‌లో బతుకమ్మ సంబురాలు

నస్రుల్లాబాద్‌లో..

మహ్మద్‌నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కోటగిరిలో..



రుద్రూర్‌లో నిర్వహించిన వేడుకల్లో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న స్పీకర్ పోచారం

కనబడుటలేదు
కొండూర్ చిన్న భోజన్న తండ్రి పోశెట్టి వయస్సు: 48 సంవత్సరాలు (మూగవాడు) తేది: 14-10-2023 రోజు నుండి కనబడుట లేదు. గ్రా: నాశేశ్వర్, మం: నవీపేట ఆదూకి తెలిసినవారు ఈ నెంబర్‌కి సంప్రదించగలరు.
కొండూర్ చిన్న భోజన్న తండ్రి: పోశెట్టి
సెల్:9963271448
9010252392